315) దేవగాంధారి

ప॥ అన్నిటికి మూలమని హరి నెంచరు। పన్నినమాయలో వారు బయలు వాకేరు॥

చ॥ ప్రకృతిబోనులోపల జిక్కి జీవులు। అకట చక్కనివార మనుకొనేరు।
సకలపుణ్యపాపాలసంధిజన్మములవారు। వెకలిసంసారాలకే వేడుకపడేరు॥

చ॥ కామునియేట్ల దిగగారేటిదేహులు। దోమటితమబదుకే దొడ్డదనేరు।
పామిడికోరికలకు బంట్లైనవారలు। గామిడితనాల దామే కర్తల మనేరు॥

చ॥ యితరలోకాలనెడియేతెపుమెట్లప్రాణులు। కతల మోక్షమార్గము గంటిమనేరు।

*****************************************************************************



*****************************************************************************

తతి నలమేల్మంగపతి శ్రీవేంకటేశ్వర। మతకాననున్నవారు మారుమలనేరు॥